క్లుప్తంగా

రైతుల సంక్షేమమే లక్ష్యం

బ్రహ్మంగారిమఠం: రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ కె.చలపతి అన్నారు. బ్రహ్మంగారిమఠంలో శనివారం సోమిరెడ్డిపల్లె గ్రామ రైతు ఉత్పత్తిదారుల సంస్థ లిమిటెడ్ రెండో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ ఇప్పటి వరకూ 310 మందికి పైగా రైతులు సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న రైతులకు వ్యాపార సహకార సంస్థ రూపంలో షేర్స్ అదనంగా అందుతాయని పేర్కొన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ సీబీబీఓ బీఎం సతీష్, ఆర్‌పీ జయదేవ్, ఖాజీపేట, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి సీఈఓలు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రొద్దుటూరు : డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు బి.జయరామిరెడ్డి ఆకాంక్షించారు. శనివారం వైఎస్సాఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వినియోగం – వాటి పర్యావసనాలు అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఎస్.కిరణ్, హరినాథరెడ్డి పాల్గొన్నారు.

పరామర్శ

అట్లూరు: జర్నలిస్ట్ పాలకొండు రాధాకృష్ణారెడ్డి కుటుంబాన్ని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ శనివారం పరామర్శించారు. ఈనెల 18న రాధాకృష్ణారెడ్డి తండ్రి పాలకొండు చిన్నగోపిరెడ్డి(92) మృతి చెందారు. శనివారం మృతుడి భార్య రామలక్షుమ్మను ఓదార్చి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బోవిళ్ల చిన్న గోపాల్‌రెడ్డి, చిన్నపరెడి పాల్గొన్నారు.

ఇంటింటి ఫీవర్ సర్వే పరిశీలన

ప్రొద్దుటూరు క్రైం : పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో నిర్వహిస్తున్న ఇంటింటి ఫీవర్ సర్వేను డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శాంతికళ, జిల్లా మలేరియా అధికారిణి మనోరమ శనివారం పరిశీలించారు. సర్వే ఎలా చేస్తున్నారు, ఏఏ అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారనే విషయాలను సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏఎంఓ వెంకటరెడ్డి, వైద్యులు శివప్రసాద్‌రెడ్డి, హిమబిందు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంటల సాగులో సస్యరక్షణ ముఖ్యం

మైదుకూరు : పంటల సాగులో సస్యరక్షణ చర్యలు ముఖ్యమని మండలంలోని వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.బాలకృష్ణ అన్నారు. శనివారం కేంద్రంలో పంటల సాగులో సస్యరక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పారిజాత కంపెనీ వారు అందించిన సస్యరక్షణ సేఫ్టీ కోట్స్‌ను పంపిణీ చేశారు. పారిజాత కంపెనీ మేనేజర్ వెంకటేష్, బీపీ ప్రతాప్‌రెడ్డి, బాల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మంత్రి పర్యటనను జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటనను జయప్రదం చేయాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వరుణ్ కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఆయన ప్రొద్దుటూరుకు వస్తున్నారని తెలిపారు. మధ్యాహ్నం పుట్టపర్తి సర్కిల్ నుంచి రాయల్ కౌంటీ వరకు జరిగే స్వాగత యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. సాయంత్రం 5 గంటలకు రాయల్ కౌంటీ రిసార్ట్స్‌లో మంత్రికి సన్మాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

బీజేపీ కార్యకర్తల సమావేశం

ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి స్థానిక శివాలయం సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించే బీజేపీ కార్యకర్తల సమావేశానికి మంత్రి హాజరవుతారని బీజేపీ పట్టణాధ్యక్షుడు వంకాదర నరేంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ శ్రేణులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తల్లీ.. చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించు

- శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారం తగదు
- రాజకీయ దుర్బుద్ధితో తిరుమల పవిత్రతకు భంగం
- ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నేతల పూజలు



బద్వేలు అర్బన్ : వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ, వైఎస్సార్‌సీపీ నాయకులు

అట్లూరు: అట్లూరు మండల పరిధిలోని రెడ్డిపల్లిలో వెలసిన పోలేరమ్మ ఆలయంలో సీఎం చంద్రబాబుకు సద్బుద్ధి ప్రసాదించు తల్లీ అంటూ బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ శనివారం పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ ఆలయాల అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ. 5,200 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. అలాగే 300 పురాతన దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించారని గుర్తుచేశారు. అలాంటి వ్యక్తిపై అబద్ధపు ఆరోపణలు చేయడం చంద్రబాబు నైజానికి నిదర్శనమని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మణ్యం మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి రామకృష్ణారెడ్డి, అటవీశాఖ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ రొండా మల్లికార్జునరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, బోవిళ్ల చిన్నసూరారెడ్డి, వేములూరు సర్పంచు గోవర్ధన్‌రెడ్డి, నాయకులు లక్ష్మినరసారెడ్డి, లక్ష్మిరెడ్డి, పెంచల్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రాజారెడ్డి, రమణయ్య, వెంకటేష్, తిరుపాల్, మునెయ్య, శ్రీనివాసులు, చిన్న మునిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలు దెబ్బతీయద్దు

బద్వేలు అర్బన్ : చంద్రబాబునాయుడు తన రాజకీయ లబ్ధి కోసం కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించడం తగదని ఎమ్మెల్యే డాక్టర్ సుధ హితవుపలికారు. తిరుమల ప్రతిష్టను దెబ్బతీసేలా శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వాడారంటూ.. చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, ఆయనకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆధ్వర్యంలో నెల్లూరు రోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ కుడా చైర్మన్ గురుమోహన్, వైఎస్సార్‌సీపీ నగర విభాగం రాష్ట్ర అధ్యక్షులు బంగారుశీనయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, మాజీ కార్పొరేషన్ల డైరెక్టర్లు సుందర్‌రామిరెడ్డి, కేశవరెడ్డి, మాజీ ఎంపీపీలు వెంకటేశ్వర్‌రెడ్డి, సరస్వతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్ పుత్తా శ్రీరాములు, ఎస్.సుబ్బారెడ్డి, మున్సిపాలిటీ, గోపవరం, అట్లూరు మండలాల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు యద్దారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సర్పంచ్‌లు చెన్నయ్య, ఓబుల్‌రెడ్డి, హసాన్, శివయ్య, బిజ్జంరమణ, రమేష్‌బాబు, వేణు, కుప్పాలశ్రీరాములు, శ్రీనివాసులునాయుడు, కుప్పాలరమణ, కృష్ణారెడ్డి, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

ఆలయాల్లో పూజలు

కాశినాయన : మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో అసత్య ప్రచారంతో తిరుమలను అపవిత్రం చేసినందుకు చంద్రబాబు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు శనివారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పూజలు

కలసపాడు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అంకన గురివిరెడ్డి, సూధా రామకృష్ణారెడ్డి, నారాయణయాదవ్, సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుమల లడ్డూలో జంతువు కొవ్వును కలిపారని, గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మంచిది కాదని, 120 కోట్ల హిందువుల మనోభావాలను దెబ్బతీశారని, ముఖ్యమంత్రికి మంచి బుద్ధిని ప్రసాదించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పురుషోత్తంరెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి, పులివీరారెడ్డి, రాంబాబు, కడపరమణారెడ్డి, మోహన్‌రెడ్డి, సింగరయ్య, థామస్ పాల్గొన్నారు.

తిరుమల పవిత్రతను కాపాడు స్వామీ

పోరుమామిళ్ల (అట్లూరు): తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందని చంద్రబాబునాయుడు చేసిన అసత్య ప్రచారాన్ని ప్రక్షాళన చేసి తిరుమల పవిత్రతను కాపాడాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ప్రార్థించారు. పోరుమామిళ్లలోని వేంటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఆయన పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల పవిత్రతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, అత్యంత ప్రీతిపాత్రమైన ప్రసాదంపై రాజకీయ దుర్బుద్ధితో అసత్య ప్రచారం చేసిన చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి భగవంతుడిని వేడుకున్నామన్నారు. మాజీ పంచాయితీరాజ్ ప్రభుత్వసలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, మాజీ ఆప్కాస్ డైరెక్టర్ చక్రవర్తి, జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ హనుమంతురెడ్డి, రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, ఎంపీటీసీలు వెంకటేశ్వర్లు, గుర్రప్ప, జల్లిచంద్ రాయుడు, రాళ్లపల్లి నరసింహులు, కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, రాజారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వీరభద్రుడు, బాబు, గంగయ్య, పట్టాభి, శ్రీనివాసులురెడ్డి, సురేష్, మస్తాన్, శేఖర్, శివ, ప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు.

బాబు రాజకీయం కోసం ఏమైనా చేస్తాడు



ప్రొద్దుటూరు: గోవిందనామ స్మరణ చేస్తున్న రాచమల్లు శివప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రొద్దుటూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు తన రాజకీయ స్వార్థం కోసం ఏమైనా చేస్తారనేదానికి గతంలో జరిగిన అనేక సంఘటనలే ఉదాహరణగా నిలుస్తాయని, అందులో భాగంగానే తిరుమల లడ్డుపై దుష్ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక బొల్లవరంలోని శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాచమల్లు పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జూన్ 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణం స్వీకారం చేశారని, అయితే శ్రీవారి లడ్డూ అపవిత్రం అయిందని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లడ్డూ నాణ్యతపై సంబంధిత కాంట్రాక్టర్ గానీ, ఈఓ గానీ, పాలకమండలి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ఓ దైవ కార్యక్రమంలో పాల్గొంటూ వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని చేతపట్టుకుని బూట్లు ధరించి ఉన్న ఫొటోను మీడియాకు చూపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హిందువా, క్రిస్టియన్‌నా అనే విషయంపై రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ భార్య, పిల్లలు క్రిస్టియన్ మతానికి చెందిన వారు కాదా అని ప్రశ్నించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, జెడ్పీ ఇన్‌చార్జి చైర్‌పర్సన్ జేష్టాది శారద, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు చిప్పగిరి ప్రసాద్, టంగుటూరు మారుతిప్రసాద్, ఎంపీపీ శేఖర్ యాదవ్, రాజుపాళెం జెడ్పీటీసీ అంజనీకుమారి, మాజీ ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు నాగేంద్రారెడ్డి, వార్డు ఇన్‌చార్జి గోనా ప్రభాకర్‌రెడ్డి, ప్రొద్దుటూరు, రాజుపాళెం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, సోములవారిపల్లె, తాళ్లమాపురం, ఉప్పరపల్లె సర్పంచ్ మోపూరు ప్రశాంతి, మాచిరెడ్డి కొండారెడ్డి, రమణారెడ్డి, కౌన్సిలర్లు లావణ్య, గరిశపాటి లక్ష్మీదేవి, వరికూటి ఓబుళరెడ్డి, ముదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, పాతకోట వంశీధర్‌రెడ్డి, పందిటి సరోజ, ద్వార్శల భారతి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, లాయర్ చంద్రశేఖర్ రెడ్డి, టౌన్‌బ్యాంకు మాజీ చైర్మన్ కుమార్‌రెడ్డి, తుపాకుల భాస్కర్‌రెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, హౌస్‌బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే లడ్డూపై వివాదం

సీఎం చంద్రబాబు నాయుడు రాజకీయ లబ్ధి కోసమే తిరుమల లడ్డూపై వివాదం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు మారిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తుపాకుల భాస్కర్‌రెడ్డి, గుత్తి శివ, మాచిరెడ్డి చైతన్యరెడ్డి, రామకృష్ణారెడ్డి, శివమోహన్‌రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని తాళ్లమాపురంలోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ ప్రత్యేక పూజలు చేశారు.

దేవుడు ఉన్నాడు.. తప్పు చేసిన వారు నాశనం అవుతారు



మైదుకూరు: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

మైదుకూరు : దేవుడున్నాడు.. తిరుమల లడ్డూ విషయంలో తప్పు చేసిన వారు నాశనం అవుతారని మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. తిరుమల లడ్డూ తయారీలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ జరిగిందంటూ చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా శనివారం మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంపల్లె తిరుమలనాథ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామిరెడ్డి మాట్లాడుతూ లడ్డూ తయారీ విషయంలో కల్తీ జరిగిందని చంద్రబాబు ప్రకటన చేశారని అయితే అది ఎప్పుడు జరిగిందో చెప్పకుండా నిందారోపణలు చేయడం శోచనీయమని అన్నారు. చంద్రబాబు తన హయాంలో ఎన్నో హిందూ దేవాలయాలను పడగొట్టించారని, అదే జగన్‌మోహన్‌రెడ్డి హిందు దేవాలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు అందజేశారని గుర్తుచేశారు.

జగన్‌తో పోటీ పడలేకే..

ఆర్టీసీ జోనల్ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబు వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో పోటీ పడలేక ఇలాంటి నిందారోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక ప్రభుత్వాన్ని నడపలేక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే జగన్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామ గోవిందరెడ్డి, ఎంపీపీలు జయచంద్రారెడ్డి, వీరనారాయణరెడ్డి, లక్ష్మయ్య, వైఎస్ ఎంపీపీ ఊటుకూరు రఘురామిరెడ్డి, సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్టు మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రెడ్యం చంద్ర శేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ గల్లా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, బండి నాగేంద్రప్రసాద్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నేట్లపల్లె శివరామ్, కిరణ్మయి, రాఘవరెడ్డి, వీవీ స్వామి, లింగన్న, ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, కోఆప్షన్ సభ్యులు ట్రాక్టర్ గౌస్, షరీఫ్, ఎంఎస్‌ఆర్, రామశివారెడ్డి, ఎల్లారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : తాళ్లమాపురం ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు




బి.కోడూరు : చెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కలసపాడు: లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టీడీపీ నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు



టీడీపీ నేతలు కూల్చివేసిన దళితుడి ఇల్లు

గోపవరం : మండల పరిధిలోని మడకలవారిపల్లెకు చెందిన రామకేశు, ఆయన కుటుంబ సభ్యులపై శుక్రవారం టీడీపీ నాయకులు దాడి చేశారు. ఓ భూ సమస్య విషయంలో టీడీపీ నాయకులు అర్ధరాత్రి అనుచరులతో వెళ్లి దళితులపై దాడి చేయడంతో పాటు రేకుల షెడ్డును తొలగించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు శనివారం టీడీపీ నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే మడకలవారిపల్లెకు చెందిన రామకేశుకు మడకలవారిపల్లె గ్రామ పొలం సర్వే నంబర్ 789, 790 లలో 1.90 ఎకరాల స్థలం ఉంది. ఆ స్థలంలో రామకేశు రేకుల షెడ్డును నిర్మించుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. అయితే సదరు స్థలాన్ని రామకేశు గతంలోనే తమకు అమ్మి డబ్బులు తీసుకుని తిరిగి స్థలంలో రేకుల షెడ్డు వేశాడని ఆరోపిస్తూ టీడీపీ నేత రామచంద్రారెడ్డి తన అనుచరులతో వెళ్లి రామకేశు, ఆయన కుటుంబ సభ్యులపై దాడి చేసి రేకుల షెడ్డును కూల్చివేశారు. దాడిలో గాయపడిన రామకేశు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రామచంద్రారెడ్డి, ఆయన అనుచరులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

భగత్‌సింగ్ ఆశయసాధనకు కృషి చేద్దాం

బద్వేలు అర్బన్ : నేటి యువత, విద్యార్థులు భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.చిన్ని, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మస్తాన్‌షరీఫ్, ఆదిల్, డీవైఎఫ్‌ఐ మహిళా కో కన్వీనర్ ఫాతిమా ర్కొన్నారు. భగత్‌సింగ్ 117వ జయంతిని పురస్కరించుకుని డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని భగత్‌సింగ్ విగ్రహానికి, సుందరయ్య భవనంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక జిల్లా ఆస్పత్రిలో శనివారం భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో యువకులు రక్తదానం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్‌రాజ్ విద్యార్థులు భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

రేబిస్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి

ప్రొద్దుటూరు క్రైం : రేబిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కామనూరు పీహెచ్‌సీ వైద్యాధికారి హనీఫ్‌బాబా తెలిపారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం కామనూరులో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28 తేదీన కుక్క కాటుకు టీకాలు కనుగొన్న డాక్టర్ లూయిస్ పాశ్చర్ గుర్తుగా ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పెంపుడు జంతువులకు టీకాలు తప్పనిసరి

ఖాజీపేట : పెంపుడు జంతువులకు తప్పనిసరిగా రేబిస్ నివారణ టీకాలు వేయించాలని ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు అరుణకుమారి నోడల్ అధికారి కృష్ణప్రియ, శోభన్ బాబుతో పాటు స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నవయుగ కవి చక్రవర్తి జాషువా



జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు

బద్వేలు అర్బన్ : నమ్మిన విలువలను, సిద్ధాంతాన్ని తన రచనల ద్వారా నిర్భయంగా ప్రకటించిన నవయుగ కవిచక్రవర్తి గుర్రంజాషువా అని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మీనాక్షిరెడ్డి కొనియాడారు. జాషువా 129వ జయంతిని పురస్కరించుకుని శనివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ఉద్యమం కాలంలో భారతమాత గొప్పదనాన్ని చాటిచెప్పే అనేక విషయాలను తన కవిత్వంలో పొందుపరిచి ప్రజల్లో దేశభక్తిని నింపారని గుర్తుచేశారు. పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బ్రహ్మయ్య, అసోసియేట్ అధ్యక్షుడు జి.పుల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.పిచ్చయ్య, పుల్లంరాజు, కోశాధికారి గంగన్న, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా గుర్రంజాషువా జయంతి

బి.కోడూరు : మండలంలోని మేకవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం పాఠశాల యాజమాన్యం, జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో కళాప్రపూర్ణ గుర్రంజాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు ఏ.డి.దేవదత్తం మాట్లాడుతూ గుర్రం జాషువా ఆనాటి సమాజంలో అసమానతను, శాస్త్రీయతను వెలికి తీసేందుకు సమాజాన్ని చైతన్యం చేసేందుకు తన కలాన్ని ఆయుధంగా చేసుకున్నారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ జాషువా ఒక పీడిత కులంలో జన్మించి తెలుగు సాహిత్య లోకంలో ఆయన ఒక దిగ్గజంగా వెలిగారని, అతని కలం, కవిత్వం, సాహిత్యం అతను మిలీనియం కవి కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు కొండయ్య, ఉపాధ్యాయులు ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.



బాలల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

బద్వేలు అర్బన్ : వసతిగృహ సంక్షేమాధికారులు, అనాథశరణాలయ నిర్వాహకులు విద్యార్థుల, వృద్ధుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సూచనలతో పట్టణంలోని పలు ఎస్సీ, బీసీ బాలుర, బాలికల వసతిగృహాలను, నిరాశ్రయుల వసతిగృహాన్ని, చైల్డ్‌కేర్ సెంటర్‌ను, అనాథశరణాలయాన్ని శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కులకు భంగం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠినచర్యలు ఉంటాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఆయా వసతిగృహాల సంక్షేమాధికారులు, అనాథ శరణాలయం, నిరాశ్రయుల వసతిగృహం, చైల్డ్‌కేర్ సెంటర్ నిర్వాహకులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ

బి.కోడూరు : బి.కోడూరులోని ప్రభుత్వ బాలుర సాంఘీక సంక్షేమ వసతిగృహాన్ని శనివారం బద్వేలు జూనియర్ సివిల్‌జడ్జి బి.గాయత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోని వసతి, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం సక్రమంగా భోజనం వడ్డించడం లేదని, నాసిరకంగా పెడుతున్నారని, వంటగదులు, బాత్‌రూంలు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో వార్డెన్ సుధాకర్‌పై మండిపడ్డారు.

